వైభవంగా లక్ష్మీనృసింహ కల్యాణోత్సవం



గౌతంనగర్: స్వాతి నక్షత్రం పురస్కరించుకుని జయగిరి లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో గురువారం స్వామివారి కల్యాణమహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ అర్చకులు రఘుకిరణాచార్యులు, కమిటీ సభ్యులు బాలరాజుయాదవ్, కొమురయ్య, మేకల రాము పాల్గొన్నారు.

గ్రూప్‌- 1 విజేతకు సత్కారం



సబితను సత్కరించిన సీసీఎస్‌ ప్రతినిధులు

కుషాయిగూడ: గ్రూప్‌- 1లో 300 ర్యాంకు సాధించి డిప్యూటీ పోలీస్‌ సూపరింటెండెంట్‌గా నియమితులైన కుషాయిగూడకు చెందిన ధీరావత్‌ సబితను సీసీఎస్‌ ప్రతినిధులు గురువారం ఘనంగా సత్కరించారు. పోలీసు అధికారిగా బాధ్యతలు స్వీకరించి ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షిస్తూ.. అభినందించారు. సీసీఎస్‌ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, హరినాయక్, లింగంనాయక్, నితిన్, జయ, సుజాత, రాఘవేంద్రరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్‌ అధికారుల బస్తీబాట

కాప్రా: విద్యుత్‌ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కుషాయిగూడ సబ్‌స్టేషన్‌ ఏఈ రామకృష్ణ తెలిపారు. గురువారం ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌ జైజవాన్‌ కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులను కలిసి విద్యుత్‌ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రజలకు మెరుగైన విద్యుత్‌ సౌకర్యాలు అందించేందుకు బస్తీబాట కార్యక్రమం చేపట్టామన్నారు. జై జవాన్‌ కాలనీలో సింగిల్‌ ఫేజ్‌ విద్యుత్‌లైన్‌ ద్వారా ఇబ్బందులు ఎదురౌతున్నాయనే విషయం తమ దృష్టికి వచ్చిందని త్రీ ఫేజ్‌ లైన్‌ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

‘ఈఎస్‌ఐ’లో ఫార్మసిస్ట్‌ డే

మల్లాపూర్: నాచారం ఈఎస్‌ఐ ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్‌ ఎంప్లాయిస్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో వరల్డ్‌ ఫార్మసిస్ట్‌ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫార్మసిస్ట్‌ గ్రేడ్‌-1 గౌసియా, నర్సింగ్‌ సూపరింటెండెంట్‌ అనిత, యూనియన్‌ అధ్యక్షులు విక్టోరియా, కార్యదర్శి వేణుకుమార్, అరుణ, భాగ్య, జిమ్మి, సంతోష్, శ్రీనివాస్, రమేష్, రఘు, కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అల్వాల్: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన నేరేడ్‌మెట్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకతీయనగర్‌లో నివసించే ఎం.సుబ్బారావు (20) మేస్త్రి. కాగా గురువారం ఉదయం నేరేడ్‌మెట్‌ నుంచి సఫిల్‌గూడకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. మూడు గుళ్ల వద్దకు రాగానే కుషాయిగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా ఉండటంతో సడన్‌ బ్రేక్‌ వేశాడు. ఈ క్రమంలో బైక్‌ అదుపుతప్పి ఆర్టీసీ బస్సు కింద పడి, అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘ఓపెన్‌ డే’కు సిద్ధం !

- నేడు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 వరకే ప్రవేశం
- ప్రతి ఏటా పెరుగుతున్న విద్యార్థుల సందర్శన



జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ ముఖ ద్వారం

ఉప్పల్: జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ దాదాపుగా అందరికి సూపరిచితమే. ఇక్కడికి రావాలన్నా.. పరిశోధనల గురించి తెలుసుకోవాలన్నా.. విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని కనబరుస్తారు. ఒక్కసారి ప్రాంగణంలో అడుగుపెడితే తాము కూడా సైంటిస్టులు కావాలనే ఆలోచన విద్యార్థుల మెదడులో కలుగుతుందనడంలో సందేహం లేదు.

ఆకట్టుకుంటున్న పచ్చదనం..

ఎన్‌జీఆర్‌ఐలో ఎటుచూసినా ఏపుగా పెరిగిన వృక్షాలు దట్టమైన అడవిని తలిపిస్తున్నాయి. జాతీయ పక్షి రాగాలు వీనులవిందు చేస్తాయి. ఓపెన్‌డే సందర్భంగా విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగానే ఇక్కడి పరిశోధకులు, సిబ్బంది అంతే ఉత్సాహంతో విద్యార్థులను ఎంతో ఆప్యాయంగా స్వీకరిస్తూ వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఎంతో ఓపికగా వారి స్థాయిలోకి దిగి వివరించడంతో ప్రతి ఏటా ఓపెన్‌డేకు వచ్చే స్కూళ్లు, కళాశాలల విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది.

ఎన్‌జీఆర్‌ఐ గురించి..

జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ దేశంలోని భూమికి సంబంధించిన భౌతిక విషయాల మీద పరిశోధన చేసే ప్రభుత్వ సంస్థ. భూమి ఉపరితలం, భూగర్భంలో చోటు చేసుకునే పరిణామాలు, మార్పులను అధ్యయనం చేయడానికి మహానగరంలో 1961లో భారత శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి (సీఎస్‌ఐఆర్)ను ఉప్పల్‌లో నెలకొల్పారు.

150 ఎకరాల్లో విస్తీర్ణం..

దేశంలో అతిపెద్ద పరిశోధన, అభివృద్ధి సంస్థగా గుర్తించబడిన దీని విస్తీర్ణం దాదాపుగా 150 ఎకరాల వరకు ఉండొచ్చని అంచనా. 200 లకు పైగా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఈ సంస్థలో పని చేస్తున్నారు.

ముఖ్య పరిశోధన రంగాలు

హైడ్రో కార్బన్, బొగ్గు అన్వేషణ, ఖనిజ సంపదల అన్వేషణ, గాఢ భూకంప ధ్వనుల అధ్యయనాలు, భూగర్భ జలవనరుల అన్వేషణ, నిర్వహణ, భూకంప ప్రమాదాల అంచనా, భూకంపాలు వచ్చే సంభావ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించడం. వీటితో పాటు భూమి అంతర్భాగ నిర్మాణం, పరిణామం సిద్ధాంతాల అధ్యయనం భౌగోళిక పరికరాల అభివృద్ధి, జియోథర్మల్‌ అన్వేషణ తదితర పరిశోధన రంగాలు ఉన్నాయి.

విప్లవాత్మక అభివృద్ధికి నాంది



పరిశోధన రంగంలో సీఎస్‌ఐఆర్ నేషనల్‌ జియోఫిజికల్‌ రీసెర్చ్‌ ఇన్‌స్టిట్యూట్‌ అనేక విప్లవాత్మక అభివృద్ధిని సాధించింది. ఎన్నో ప్రజా ప్రయోజన పరిశోధనలు చేసి ప్రపంచఖ్యాతిని సంపాదించింది.ప్రతి ఏటా నిర్వహించే ఓపెన్‌ డే యువ మెదళ్లలో వైజ్ఞానిక ఉత్సుకతను రేకెత్తించడానికి ఇది ఓ ప్రత్యేక అవకాశం.

– డా. ప్రకాశ్‌కుమార్, ఎన్‌జీఆర్‌ఐ డైరెక్టర్

వరద ముంపునకు శాశ్వత పరిష్కారం



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఓల్డ్‌ మల్కాజిగిరిలో..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: నియోజకవర్గంలో ముంపు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం బండచెరువు దిగువ ప్రాంతంలో ఎస్‌ఎన్‌డీపీ, హైడ్రా, జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాలకాలంగా సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ హయాంలో పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణమే జరిగిందన్నారు. బండచెరువు దిగువ ప్రాంతాల కాలనీల్లో నాలా విస్తరణ కష్టంగా ఉందని, కోర్టు కేసులు కూడా ఓ కారణమన్నారు. ఈస్ట్‌ ఆనంద్‌బాగ్, జెస్టీసీ మీదుగా లాలాపేట్‌ వరకు నాలా నిర్మాణం చేపడితే వరద ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించామన్నారు. అధికారులు ఎస్‌ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ మాధవీలత, లక్ష్మణ్, డీఈలు సందీప్, లౌక్య, ఏఈలు సత్యలక్ష్మి, డీజీఎం అశ్రిత, డీఈ శుక్లజ, హైడ్రా చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్‌ మురుగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

◆ ఓల్డ్‌ మల్కాజిగిరిలో మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. మ్యాన్‌హోల్స్‌ నిండిపోవడంతో ఇళ్లలోకి వరదనీరు వస్తోందని స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. మ్యాన్‌హోల్స్, నాలాల్లో పూడికతీతపై ఆరా తీశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకూడదని సూచించారు. వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు.

ముంపు ప్రాంతాల్లో కార్పొరేటర్ల పర్యటన

గౌతంనగర్: వర్షాకాలంలో ముంపు ప్రాంతాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్‌ మేకల సునీత అన్నారు. గురువారం ఇందిరానెహ్రూనగర్‌లో ఇటీవల ముంపునకు గురైన ప్రాంతాలను జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్‌ పరిశీలించారు.

మల్కాజిగిరి: ఎస్‌ఎండీసీ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌ అన్నారు. గురువారం ఎస్‌ఎన్‌డీపీ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, సర్కిల్‌ ఈఈ లక్ష్మణ్‌లతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. వరద ముంపు సమస్య పరిష్కారానికి అవసరమైన చోట నాలా విస్తరణ చేయడంతో పాటు నాలాల్లో పూడిక తొలగించాలని సూచించామన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: డివిజన్‌ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలోని ఈస్ట్‌ అన్నపూర్ణ కాలనీలో రూ.10 లక్షలు, కేఎల్‌రెడ్డినగర్‌ కాలనీలో రూ.6.5లక్షలతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం కార్పొరేటర్‌ దేవేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవసరమైన చోట కొత్త పైపులైన్లు వేస్తున్నామని, మురుగు రోడ్లపై పారకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జలమండలి జీఎం సంతోష్, డీజీఎం సతీష్, మేనేజర్‌ సిరాజుద్దీన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

ఉప్పల్: ఉప్పల్‌ భగాయత్‌లోని బొప్పన్న చెరువు అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉప్పల్‌లోని పోచమ్మ ఆలయాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. యువత భక్తి భావాలతో ముందుకురావడం శుభసూచకమన్నారు. యువత ఈసారి అమ్మవారి దీక్ష చేయడం అభినందనీయమన్నారు. బీఆర్‌ఎస్‌ నేతలు ప్రవీణ్‌ముదిరాజ్, నాగరాజు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి తదితరులు

కుషాయిగూడ: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్‌ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి అన్నారు. గురువారం డివిజన్‌ పరిధిలోని ఈసీనగర్‌లో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంజినీరింగ్‌ డీఈ బాలకృష్ణ, బొడిగె ప్రభుగౌడ్, నవనీతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా పథకాన్ని పునరుద్ధరించాలి

మల్లాపూర్: డ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులు, గిగ్‌వర్క్స్‌ రూ.5 లక్షల ప్రమాదబీమా పథకాన్ని పునరుద్ధరించాలని బీఆర్‌టీయూ ట్యాక్సీ నేతలు మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆటోక్యాబ్‌ డ్రైవర్లకు గత ఎన్నికల్లో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకపోవడంతో ఎంతోమంది డ్రైవర్లు మృతి చెందారన్నారు. గిగ్‌ వర్కర్స్‌ డ్రైవర్స్‌ వెల్ఫేర్‌ బోర్డు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరారు. నగేష్‌కుమార్, రాజుయాదవ్, అశోక్‌గౌడ్, నరేష్, శ్రీశైలం, మల్లేష్‌ పాల్గొన్నారు.



కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌టీయూ నేతలు

రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి..

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రంగు రంగుపూలతో మహిళలు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో బతుకమ్మను పేర్చి, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ ఆటపాటలతో సందడిచేశారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి ఎస్‌.ఎన్‌.శ్రీదేవి



కాప్రా సర్కిల్‌ కార్యాలయంలో..



అల్వాల్‌ సర్కిల్‌ కార్యాలయంలో కార్పొరేటర్లు శాంతి, సబిత తదితరులు



పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌లో..

ఆర్థికసాయం

గౌతంనగర్: పదోతరగతి విద్యార్థిని స్కూల్‌ ఫీజుకు బ్రాహ్మణ సేవా వాహిని ఆధ్వర్యంలో రూ.36 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సేవా వాహిని సభ్యులు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ప్రతిఏటా పేద విద్యార్థులకు పుస్తకాలు, ఫీజులు చెల్లిస్తూ.. వారి ఉన్నత చదువులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు.

రహదారిని పునరుద్ధరించి..

దూరభారం తగ్గించాలి

మల్లాపూర్: నాచారం రాఘవేంద్రనగర్‌ కాలనీలో మూసివేసిన రహదారిని తొలగిస్తే కాలనీవాసులకు మేలు జరుగుతుందని నాచారం కార్పొరేటర్‌ శాంతిసాయిజెన్‌శేఖర్‌ ట్రాఫిక్, ఇంజనీరింగ్‌ అధికారులకు సూచించారు. గురువారం ట్రాఫిక్, ఇంజినీరింగ్‌ అధికారులతో కలిసి ఆమె రోడ్డును పరిశీలించారు. రోడ్డును మూసివేయడంతో యూటర్న్‌ కోసం కిలోమీటరు మేర వెళ్లాల్సి వస్తుందని, రోడ్డు మధ్య ఉన్న సెంట్రల్‌ మీడియన్‌ను కొంతభాగం ఇరువైపులా తొలగిస్తే రోడ్డు విశాలంగా ఉంటుందని కార్పొరేటర్‌ సూచించారు. ట్రాఫిక్‌ నియంత్రణకు కొద్ది రోజులు ట్రాఫిక్‌ కానిస్టేబుల్‌ను నియమించి, సిగ్నల్‌ ఏర్పాటు చేయాలన్నారు. డీఈ బాలకృష్ణ, ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్లు నాగరాజునాయక్, వర్క్‌ఇన్‌స్పెక్టర్‌ విజయ్‌కుమార్‌ తదితరులున్నారు.



కాత్యాయనీ దేవిగా అమ్మవారు



ధాన్యలక్ష్మి అలంకరణలో..



మధుర మీనాక్షి అమ్మవారి అలంకారంలో అన్నపూర్ణదేవి



అన్నపూర్ణగా జ్ఞానసరస్వతిదేవి



చండికాదేవిగా నిమిషాంబదేవి

చండికాదేవి నమోస్తుతే !

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాత్యాయనీదేవి అవతారంలో నాల్గవ రోజు అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం పలు దేవాలయాలు, అమ్మవారి మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు శక్తి స్వరూపంలో దుష్ట సంహారిణిగా ధర్మ పరిరక్షణ చేస్తుందని, అర్చక స్వాములు తెలిపారు. సామూహిక కుంకుమార్చనలు ఆకట్టుకున్నాయి.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



ఉప్పల్‌ వాసవి ఆలయంలో గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు



లక్ష్మీనర్సింహ్మకాలనీలో ఎమ్మెల్యే బండారి



అల్వాల్‌ కన్యకా పరమేశ్వరి ఆలయంలో..



కేఎల్‌రెడ్డినగర్‌ దుర్గామాత దేవాలయంలో..

పండిట్‌ దీన్‌దయాళ్‌ యువతకు స్ఫూర్తి

రామంతాపూర్: రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ మాజీ అధ్యక్షుడు, బీజేపీ సిద్ధాంతకర్త పండిట్‌ దీన్‌దయాళ్‌ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్‌ ప్రభాకర్, కార్పొరేటర్‌ బండారు శ్రీవాణితో కలిసి చిన్న చెరువు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఉద్యోగుల పాల్గొని శ్రమదానం చేశారు.



ఈసీఐఎల్‌లో శ్రమదానం చేస్తున్న ఉద్యోగులు

మౌలాలి: స్వచ్ఛభారత్‌ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మౌలాలి కార్పొరేటర్‌ గున్నాల సునీత అన్నారు. సంతోష్‌నగర్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొని చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. అనంతరం ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. డివిజన్‌ అధ్యక్షుడు శివగౌడ్, వెంకటేష్, మహేష్, అలివేలు, నటరాజ్, గోపి తదితరులున్నారు.

మల్లాపూర్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మేడ్చల్‌ జిల్లా కిసాన్‌ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం దీన్‌దయాల్‌ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి సేవలను కొనియాడారు. నవీన్‌కుమార్, ఉప్పల్‌ మహిళా కన్వీనర్‌ అనితారెడ్డి, వరలక్ష్మి, దయానంద్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఆనంద్‌గుప్తా, బాలు, శ్రీనివాస్‌యాదవ్, నారాయణరెడ్డి తదితరులున్నారు.



మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్‌ సునీత



మొక్క నాటుతున్న బీజేపీ నేత మోహన్‌రెడ్డి